
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 11 నవంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ముందస్తు దీపావళి సంబరాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలం లోని మండలం సౌత్ ఆములూరు ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా జరుపుకునే పండుగలలో దీపావళి ఒకటన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దీపావళి పండుగ జరుపుకుంటారని అహ్మద్ బాషా తెలిపారు. విద్యార్థులు కు దీపావళి పండుగ విశిష్టతను తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు ఎం. మురళి, కె. హెప్సీ విద్యుల్లత, బి. కృష్ణవేణి, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాఠశాలలో మతాబులు కాల్చి ముందస్తు దీపావళి సంబరాలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

15న చలో విజయవాడ విజయవంతం చేద్దాం

-సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో మూడు ప్రాంతాల నుంచి సిపిఎం ఐదవేల 'ప్రజారక్షణ భేరీ' పేరుతో నిర్వహించిన బస్సు యాత్ర విజయవాడకు చేరుకుందని, ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన చలో విజయవాడ కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో వామపక్షపార్టీ కార్యకర్తలు, కలిసివచ్చే రాజకీయ పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు నిచ్చారు.శుక్రవారం నగరం లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఈ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతోమాట్లాడుతూ ...రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రక్షణ భేరీ పేరుతో నిర్వహించిన బస్సు యాత్రలో ప్రజలు అనేక సమస్య లను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకొచ్చారన్నారు. ముఖ్యం గా రాష్ట్రం విడిపోయే సమయంలో పేర్కొన్న విధంగా రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వామపక్ష పార్టీలు నిర్వహించిన బస్సు యాత్రలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక భూములు బీడు వారిపోయి ఉన్నట్లు గుర్తించామన్నారు. కారణం రైతులు పంటలు సాగుబడి చేసుకొనేందుకు నీటిని సకాలంలో ప్రభుత్వం సరఫరా చేయలేక పోయిం దన్నారు. పంటలు సాగు బడికి కాకుండా తాగు నీరు సైతం సరఫరా చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో ఇంత దారుణం చోటు చేసుకున్నా కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించే ధైర్యం చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 400 మండ లాలు కరువు కోరల్లో చిక్కుకొని రైతాం గం, ప్రజలు విలవిల్లాడుతుంటే ప్రభుత్వం మాత్రం నామ మాత్రంగా 103 మండలాలను మాత్రమే ప్రకటించిందన్నారు. ఇప్పటికైనా సమయం మించి పోలేదని ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఉన్నతాధికారులు ఈ క్రాప్ నమోదు చేసి కరువు మండ లాలను ప్రకటించేందుకు అవసర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక జిల్లాలో సుమారుగా 25 కరువు మండలాలు న్నాయన్నారు. వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని వాటిని కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించా లన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రంగ సంస్థ లుగా ఉన్న పరిశ్రమలను ప్రయి వేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


దన్నారు. రాష్ట్రంలో నెలకొని ఉన్న ప్రధాన సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నవంబరు 15వ తేదీన విజయవాడలో భారీ ప్రదర్శన మహాసభ నిర్వహిస్తున్నా మన్నారు. ఐదేళ్ల పాలనలో మహిళా ఆమోదం తెలిపిన మహిళా రిజర్వేషన్ ను రాను న్న ఎన్నికల నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు.విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆలోచన ఉపసంహరించు కోవాల న్నారు. ఆ దిశగా ఉద్యోగులు, కార్మికులు ఇప్పటికీ పోరాటం చేస్తున్నా న్నారు. ఈ సమస్యపై ప్రతిపక్ష పార్టీలు మాట్లాడకపోవడం దారుణమన్నారు. ఈ మహాసభలో ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి , బివి రాఘవులు పాల్గొని ప్రసంగి స్తారన్నారు. దేశంలో బిజెపి మత ఘర్షణలు సృష్టించి, ముస్లిములపై దాడులను ప్రోత్సహిస్తుందని, ఇవన్నీ పరిశీలిస్తే కేంద్రంలో ఉన్న బిజెపి అనుస రిస్తున్న మతోన్మాదానికి పరాకాష్టగా ప్రజలు అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం జగనన్న ఇళ్ల పేరుతో నిర్మిస్తున్న కట్టడాలన్నీ నాసిరకంగా ఉన్నా యన్నారు. అందుకు ఉదాహరణ ఐదేళ్ల కురిసిన చిన్నపాటి చిరు జల్లులకే ఈ ఇళ్లు కూలిపోయా యన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్ రావులు మాట్లాడుతూ రాష్ట్రమంతా గాలివృద్ధికి ఆకాంక్షిస్తూ వామపక్ష పార్టీలు బస్సుయాత్ర నిర్వహించా యన్నారు. జిల్లాలో కరవు విలయ తాండం చేస్తుం దన్నారు. కోవూరు పరిసర ప్రాంతాల్లో పంటలు సాగుబడి చేసేందుకు నీరు సరఫరా చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. జిల్లాలోని టిడ్కో ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేసి సరఫరా చేసేం దుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, పి.శ్రీరాములు , సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, అజీజ్ , మహిళా నాయ కురాలు షేక్ మస్తాన్‌బీ, పాల్గొన్నారు.

టిప్పు సుల్తాన్ జయంతి

ప్రజాశక్తి-నెల్లూరు

ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించే కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఆవాజ్ ఫౌండర్ లో ఒకరైన షేక్ రియాజ్ మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ బ్రిటిష్ వాళ్లతో ఏ విధంగా పోరాడారు, ప్రజలను ఏ విధంగా పరిపాలించారు. కులమతాలకు అతీతంగా రాజ్య పరిపాలన సాగించిన విషయం వివరించినారు. నగర కమిటీ సభ్యులు, నగర కమిటీ అధ్యక్షులు షేక్ ఫయాజ్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఆవాజ్ నాయకులు


ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి నారాయణ

ప్రజలకు సుపరిపాలన అందిస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ:టిడిపికి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని స్వచ్ఛందంగా ప్రజలు తరలొచ్చి తమకు మద్దతు తెలుపుతున్నారని సుపరిపాలన అందించి సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేస్తామని మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు15వ డివిజన్‌లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయనకు స్థానిక టిడిపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ కండువాలు కప్పి,శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నగరానికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని లక్ష్యంతో భూగర్భ డ్రైనేజీ నిర్మించామన్నారు.దీని వలన దోమలు కూడా కనిపించవన్నారు. వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్త పరిచారు. సంగం నుంచి నెల్లూరు నగరానికి శాశ్వత తాగునీటి పథకం కింద ప్రత్యేక పైప్‌లైన్ నిర్మించామన్నారు .రాష్ట్రంలో దౌర్జన్య ప్రభుత్వం నడుస్తోందని బలవంతంగా కేసులు పెట్టడం,అన్యాయంగా ఇబ్బంది పెట్టడం తప్ప వైసిపి ప్రభుత్వానికి అభివృద్ధి ఊసే పట్టడం లేదని మండిపడ్డారు. అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలోటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కోమిటిల్ల, రాష్ట్ర కార్యదర్శి దొడ్డపునేని రాజానాయుడు, పెంచల చౌదరి అంచుల శ్రీనివాసులు నాయుడు, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ


ప్రజాశక్తి-కందుకూరు:ఆకలికి అందరూ బంధువులే అనే నినాదంతో ఐ.ఎ.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం దాతల సహాయంతో పేదవారికోసం కందుకూరులో నిస్సహ యులైన వృద్ధులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందించడం జరిగింది.ప్రతి ఒక్కరూ తమ సామా జిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమా జానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు. కార్యక్ర మంలో ప్రెసిడెంట్ సాజిద్,ట్రెజరర్ హఫీజ్,ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్, పఠాన్ షంషుద్దీన్ పాల్గొన్నారు.



త్వరలో మంత్రి కాకాణి జైలుకు:సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నకిలీ డాక్యుమెంట్ల కేసులో త్వరలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జైలు కెళ్లడం ఖాయమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు.ప్రజాప్రతినిధులపై కేసులను త్వరగా తేల్చాలని రాష్ట్రాల హైకోర్టులకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నిన్ననే నిర్దేశించారు ఒక్క ఏపీలోనే ప్రజాప్రతినిధులపై 146 కేసులుండగా వాటిలో ఐదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న 50 కేసుల్లో సీఎం జగన్ రెడ్డిపైన డజనుకు పైగా కేసులుండగా, వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపైనా అరడజనుకు పైగా ఉన్నాయ న్నారు.ప్రజాప్రతినిధులపైన కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేసి ఏడాది లోపే తీర్పు ఇవ్వాలని గతంలోనే సుప్రీంకోర్టు ఆదేశించి ఉందన్నారు.అది జరగలేదు కాబట్టే అప్పట్లో తండ్రి అధికారాన్ని అడ్డుబెట్టుకుని క్విడ్ ప్రోకో ద్వారా జగన్ రెడ్డి దోచేశారన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని దోచేసే పరిస్థితి వచ్చిందన్నారు.ఇక్కడ కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నకిలీ మద్యం, నకిలీ పత్రాలు, ఇళ్ల స్థలాల కబ్జా తదితర కేసులున్నా యన్నారు.నకిలీ పత్రాల కేసుకు 8 ఏళ్లు పూర్తయిపోయిందన్నారు. నకిలీ మద్యం కేసు అయితే 10 ఏళ్లు గడిచిపోయిందన్నారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఏడాదిలోపు తీర్పులు వచ్చి ఉంటే ఈ రోజు కాకాణి గోవర్ధన్ రెడ్డి జైలులో ఉండాలన్నారు.ఆ కేసులన్నీ ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటంతో ఇప్పుడు ఆయన మంత్రి అయ్యా రన్నారు. 31 కేసుల్లో నిందితుడిగా ఉన్న సిఎం జగన్ రెడ్డి, కాకా ణిపై ఉన్న ఆరేడు కేసులు తక్కువే అని మంత్రివర్గంలోకి తీసుకున్నారన్నారు. జైలులో ఉండాల్సిన కాకాణి ఈ రోజు మంత్రిగా వేల కోట్లు దోచుకుంటున్నాడని తెలిపారు. ఓ వైపు వ్యవసాయ శాఖ, మరోవైపు సర్వేపల్లి నియోజకవర్గంలోని గ్రావెల్, బూడిద, మట్టి, ఇసుక, టోల్ గేట్లు, ఇంకోవైపు పొరుగు నియోజకవర్గాల్లోని క్వార్ట్జ్..ఇలా దేనినీ వదిలిపెట్టడం లేదన్నారు. జనం మీద పడి దోచుకోమని కాకాణికి సిఎం జగన్ రెడ్డి లైసెన్స్ ఇచ్చినట్టుందన్నారు. హోల్ సేల్ దోపిడీ తాను సాగిస్తానని, రిటైల్ దోపిడీ మంత్రులు, ఎమ్మెల్యేలు సాగించాలని జిల్లాలను అప్పగించినట్టున్నారు. వేల కోట్లు అక్రమంగా ఆర్జించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి మిగిలిన కేసులను ఎలా మేనేజ్ చేసుకుంటాడో తెలియదు కానీ నేను పెట్టిన కేసులో మాత్రం శిక్షపడకుండా తప్పించుకోలేడన్నారు. నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని నకిలీ డాక్యుమెంట్లు సష్టించిన కేసులో ఆయన పాపం పండబోతోందన్నారు. సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం త్వరగా విచారణ జరిగి ఈ కేసులో ఆయనకు శిక్ష ఖాయం..త్వరలోనే జైలుకు వెళ్లడానికి ఆయన సిద్ధంగా ఉండాలన్నారు.



డాక్యుమెంటును చూపిస్తున్న దృశ్యం

నేడు వామపక్షాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

ఇజ్రాయిల్ దేశ సైన్యం పాలస్తీన దేశంపై సైనికదాడులకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నేడు ఉదయం 10గంటలకు నగరంలోని సుందరయ్య విగ్రహం సెంటర్ నుంచి శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ సుందరయ్య విగ్రహం నుంచి విఆర్‌సి సెంటర్‌లోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఈ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, మేధావులు, రాజకీయ పార్టీల ప్రముఖులు, యువజన సంఘాలు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ప్రభుత్వ నియమాలకు లోబడి విక్రయాలు

ప్రజాశక్తి-నెల్లూరు:జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి, ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలని, ఎవరైనా ప్రభుత్వ నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు పత్రికా సమావేశం నిర్వహించి సాధ్యమైనంతవరకు కాలుష్యరహిత టపాసులనే కాల్చాలని సూచించి, అందరూ ఆనందంగా ముందు జాగ్రత్త చర్యలతో ప్రశాంత వాతావరణంలో దీపావళి పండుగ జరుపుకోవాలని సూచన చేశారు.

టిడిపి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు: బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుకి ఆప్యాయంగా పట్టణ ప్రజలు స్వాగతం పలుకుతున్నారు.వైసిపి పరిపాలనలో ఎదురవుతున్న ఇబ్బందులు, తాము పడుతున్న కష్టాలను నాగేశ్వరావుకి చెప్పుకొని మహిళలు బాధపడుతున్నారు. 13వ వార్డు బండపాలెం, బ్రహ్మంగారి గుడి ప్రాంతాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నాగేశ్వరరావు నాగేశ్వరరావు నిర్వహిచారు. ఉదయం 6 గంటల నుంచే వార్డులో తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ వారి సమస్యలను ఓపిగ్గావిన్నారు. పింఛన్లు, రెవెన్యూ సమస్యలు, రోడ్లు, సైడు కాలువలు, పారిశుధ్యం, సొంతిల్లు, నివేశన స్థలాలు తదితర సమస్యలను మహిళలు వివరించారు. వైసిపి పాలనలో ధరలు, ఛార్జీలు పెరగడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం, పెచ్చుమీరిన దోపిడీ, అభివద్ధి లేకపోవడాన్ని నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించిన స్థానికులు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో అందరూ టిడిపికి మద్దతు పలకాలని, దుర్మార్గపు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని పిలుపునిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, యల్లంటి మాల్యాద్రి, కనకరాజు, బూసి రాజ, బెంగళూరి సుధాకర్, వరప్రసాద్, కిషోర్, శీను, కోటపురి శీను, చెంచు కష్ణ ,జక్కుల హరి, బలరాం, వెంకటేశ్వర్లు, కాకుమాని మాల్యాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు..



బాల్య వివాహాలను అరికట్టాలి


ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: నవ సమాజ నిర్మాణానికై బాల్య వివాహాలను నిర్మూలించాలని, వివాహ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, కమిషనర్ వికాస్ మర్మత్, సీనియర్ సివిల్ జడ్జి వాణిలు పేర్కొన్నారు. బాల్య వివాహ నిరోధన, పర్యవేక్షణ నగర పాలక సంస్థ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం కార్పొరేషన్‌లోని ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైద్యాధికారులు, పోలీసు విభాగం, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మేప్మా, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తహశీల్దార్ లావణ్య, ఎంపిడీఓ ప్రత్యూషలు తెలిపారు. బాల్య వివాహాలు, 18 ఏళ్ల లోపు గర్భం అంశాలపై శుక్రవారం మండలంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపిడీఓలు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని తెలిపారు. బాల్య వివాహలను ప్రోత్సహిస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, గ్రామ మహిళా సంరక్షక కార్యదర్శి టి. సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు, విఓఏ సుజన తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్ సంబరాలు

ప్రజాశక్తి-నెల్లూరు: జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్ సంబరాలకు విశేష స్పందన కనిపించింది. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించేందుకు , వారిలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసి అభివృద్ధి చేసేందుకు జనవిజ్ఞాన వేదిక ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తుందని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఉదయభాస్కర్‌రావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైన ఈ చెకుముకి సైన్స్ సంబరాలు జిల్లాలోని పలు పాఠశాలల్లో నిర్వహించారు. ఈ పోటీలల్లో 8,9,10 తరగతుల విద్యార్ధిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భవిష్యత్తులో మూఢ నమ్మకాల నుంచి ప్రజలు బయటపడి శాస్త్రీయ సమాజాన్ని నిర్మించుకోగలరని భావిస్తున్నామని జె.వి.వి జిల్లా ప్రధాన కార్యదర్శి కష్ణారెడ్డి అన్నారు. కె.ఎన్.ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాల పోటీలల్లో డాక్టర్ కె.శ్రీను నాయక్ జె.వి.వి. నెల్లూరు నగర కార్యదర్శి, మాదాల రాము, మురళి, వీరాస్వామి, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

వ్యాసరచనలో సంగీతికకు బహుమతి

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ సత్యసాయి సేవ సమితి వారు నిర్వహించిన వ్యాస రచన పోటీలో జిల్లా ప్రథమ బహుమతి పొందిన శ్రీ చైతన్య కందుకూరు విద్యార్థిని పిగిలి వెంకట సాయి సంగీతిక బహుమతి సాధించింది.గత నెల 29 వ తేదీన సత్య సాయి సేవా సమితి స్టేట్ లెవల్ లో నిర్వహించిన వ్యాస రచన ఆచార్య దేవోభవ అనె అంశం కు జిల్లా స్థాయిలో కందుకూరు శ్రీ చైతన్య హైస్కూలు లో 9వ తరగతి చదువుచున్న పిగిలి వెంకట సాయి సంగీతిక ప్రథమ బహుమతి సాధించినందుకు ప్రశంసా పత్రం తో పాటు గోల్డ్ మెడల్ అందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి.సురేష్ ఆర్ఐ అనిల్ కుమార్ , కోఆర్డినేటర్ శ్రీనివాసులు , అకడమిక్ డీన్ బ్రహ్మయ్య స్టాఫ్ మెంబరు సంగీతికను అభినందించారు.


నూతన దంపతులకు ఆశీర్వాదన

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని పలుకూరు గ్రామం కొండూరి సుబ్బారెడ్డి వెంకట రమణమ్మల కుమారుడు సుమన్ రెడ్డి లక్ష్మీ హిమలత ల వివాహం గురువారం జరిగింది. గురువారం రాత్రి అనివార్య కారణాల రీత్యా హాజరు కాలేక శుక్రవారం ఉదయం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సుబ్బారెడ్డి స్వగహానికి వెళ్లి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపిటిసి స్వర్ణ పున్నయ్య, సర్పంచ్ వీరమల్లి శ్రీను, వైసిపి నాయకులు ఈదర రమేష్, వెంకటేశ్వర రెడ్డి, యన్నాబత్తిన మాల్యాద్రి, పత్తిపాటి శ్రీను తదితరులున్నారు.

ప్రశ్నాపత్రాలు విడుదల

ప్రజాశక్తి-లింగసముద్రం

మండలకేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెకుముకి టాలెంట్ టెస్టును శుక్రవారం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాద్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక విద్యార్థులకు ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థుల ప్రతిభ బయటకు వస్తుంద న్నారు.విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచుకోవాలని చెప్పారు.చెకుముకి టాలెంట్ టెస్టుని 105 మంది రాశారు.10వ తరగతిలో డి.కిశోర్, 9వతరగతిలో బి.లక్ష్మిగీతిక, 8వతరగతి వి.సాయి వివేక్ ప్రథమ స్థానాల్లో నిలిచారని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కృష్ణకుమార్ చెప్పారు.వీరు ముగ్గురు టీంగా ఏర్పడి ఈ నెల 30న లింగసముద్రం హైస్కూల్‌లో జరిగే మండల స్థాయి చెకుముకి పోటీలో పాఠశాల తరపున పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు గారపాటి మహేంద్ర,ఉపాధ్యాయులు కిలారి వెంకటేశ్వర్లు, కె.కొండయ్య, ఎ.నారాయణ, కోటేశ్వరరావు, సుధాకర్, అశోక్, మాధవ, సుందరి, అనంతలక్ష్మి, సత్యవాణి, పద్మజ, సుమలత, నాగరాజాకుమారి, ప్రసూనాంబ పాల్గొన్నారు.



వ్యవసాయ రంగానికి పెద్దపీట

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రైతుల అభ్యున్నతిని దష్టిలో పెట్టుకొని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేసిందని వ్యవసాయ సలహా మండలి (ఏఎబి) చైర్మన్ చిల్ల కూరు ప్రసూన తెలిపారు. శుక్ర వారం వ్యవసాయాధికారి వివి శిరీష ఆధ్వర్యంలో ఏఎబి స మావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రసూన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వే సిందన్నారు. రైతుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని విత్త నాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతుభరోసా కేంద్రాల ద్వారా సకాలంలో అందజేస్తున్నట్లు తెలిపారు. (ఏడిఎ రాజ్ కు మార్ మాట్లాడారు. పచ్చి రొట్ట ఎరువుల ఆవశ్యకత, భూసార పరీక్షల ఆవశ్యకతల గురించి శిరీష రాణి అవగాహ న కలిగించారు. కార్యక్రమంలో ఏఎబి సభ్యు లు, ఏఇఓలు, విఏఎలు, రైతు లు పాల్గొన్నారు.


విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని ఓగూరు రైతు భరోసా కేంద్రంలో కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. 200 క్వింటాళ్ల కాక్ 2 తెల్ల శనగలు 130 మంది రైతులకు 40 శాతం రాయితీతో శనగ విత్తనాలను పంపిణీ చేశారు. రైతు భరోసా కేంద్రంలోని విత్తనాల నాణ్యత పరిశీలించి, రైతులకు మొలక శాతం కట్టి తదుపరి పంపిణీ చేయాలని సూచించారు. రైతులు కూడా మొలక శాతం పరిశీలించి , బాగా ఉంది అని నిర్ధారించిన తర్వాత భూమి లో విత్తన శుద్ధి చేసుకొని విత్తుకో వాలని తెలియజేశారు. రైతులందరూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటిం చాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి రాము, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె శరత్ కుమార్, తొట్టెంపూడి శ్రీనివాసులు, చీమల రాజా,రైతులు , పాల్గొన్నారు.

జనన ధ్రువీకరణ పత్రం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని స్వర్ణజీపురం యానాది సంఘంకి చెందిన మా నికల తిరుపాలు చెంచమ్మ దంపతులకి ఒక బాబు 2014 లో పుట్టిన బాబు కి జనన ధ్రువ పత్రం లేదు. సర్టిఫికెట్ లేకపోవడంతో స్కూల్లో జాయిన్ చేసుకోక (ఆధార్ లేకపోవడం వల్ల) కూలి పనుల కి వెళుతున్న బాబుని అడిగి వివరాలు తెలుసుకొని వారి తల్లిదండ్రులను కలిసి శుక్రవారం కందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో జనన ధ్రువీకరణ పత్రం అందించటం జరిగింది. అందుకు సహకరించిన హాస్పటల్ సిబ్బంది భైనీడి చిన్నారావును యానాది సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చేవూరు దుర్గాప్రసాద్ అభినందనలు తెలిపారు..


దుప్పట్లు అందజేస్తున్న దాత

వృద్ధులకు రగ్గులు పంపిణీ.

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు డివిజన్ జీవన జ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక విప్పగుంట రోడ్డు లోని గుడారాలలో నివసిస్తున్న నిరుపేద వృద్ధులకు దాతల సహకారంతో రగ్గులను శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షుడు చనమాల శ్రీనివాస రావు, కార్యదర్శి శీలం వెంకటేష్ పాల్గొన్నారు.

అనాథల మధ్య మంత్రి జన్మదిన వేడుకలు


తోటపల్లిగూడూరు లో



పొదలకూరులో

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అనాథ చిన్నారులు, మానసిక రోగుల మధ్య శుక్రవారం వ్యవ సాయశాఖ మంత్రి కాకాణి గో వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ మేరకు నెల్లూరు వేదాయ పాళెంలోని ప్రగతి ఛారిటబుల్ ట్రస్ట్‌లో అనాథలు, ఈ సందర్భంగా మా నసిక రోగులకు, అనాథచిన్నారులకు అల్పాహార విందు ఏ ర్పాటు చేశారు. రొట్టె లు (బ్రెడ్లు) బిస్కెట్స్, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ (జిజిజి) హాస్పిటల్ ప్రసూతి వి భాగంలో 250 మంది బాలింతలు, తల్లులకు బ్రెడ్స్, బిస్కెట్స్, పండ్లు పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి కాకాని గోవర్ధన్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ రా ష్ట్ర కార్యదర్శి, విజయ డెయిరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుదీర్ రెడ్డి, తలమంచి సురేంద్ర బాబు,ఉప్పల శంకరయ్య గౌడ్, కావల్ రెడ్డి రంగా రెడ్డి, గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, మెట్టా విష్ణువర్దన్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, మందల వెంకట శే ష య్య, బచ్చల సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొదలకూరు

రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పొదల కూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక షాదీ మంజిల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భారీ కేక్ కట్ చేసి వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ,కాకాణి అభిమానులకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్వచ్ఛందంగా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పొదలకూరు ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరంలో వంద మందికి పైగా రక్తదానం చేయనున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిలు తమకు భరోసాగా ఉన్నారని,వీరి సహకారంతో సమస్యలను పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. కాకాణి మంత్రిగా ఎల్లవేళలా ఉండాలని, ఆయన సేవలు రాష్ట్రానికి, సర్వేపల్లి నియోజకవర్గానికి, పొదలకూరు మండలానికి ఉండాలన్నారు. కార్యక్రమంలో పొదలకూరు జెడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, వైసిపి నాయకులు పి.రమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బి.సురేష్ కుమార్ రెడ్డి, సోమా భాస్కర్, మద్దిరెడ్డి రమణారెడ్డి, ఎం.సతీష్ కుమార్ రెడ్డి, ఎం. శివ శంకర్, ఎస్.కె. అంజాద్, ఖాదర్, ఎం. రవి, నాయకులు, కార్యకర్తలు, కాకాణి అభిమానులు, అనుచరులు తదితరులు పాల్గొన్నారు.


నెల్లూరు అర్బన్‌లో

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా నెల్లూరు వేదాయపాలెంలోని ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ లో 150 మంది అనాథలు, నిస్సహాయులు, మానసిక రోగులకు అల్పాహారం, బ్రెడ్స్, బిస్కెట్స్, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా జి జి హెచ్ హాస్పిటల్లోని ప్రసూతి విభాగమునందు 250 మంది బాలింతల తల్లులకు బ్రెడ్స్, బిస్కెట్స్, పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో విజయ డెయిరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, ముత్తుకూరు కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర నెట్ క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, మందల వెంకట శేషయ్య, సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యూజెఎఫ్ నగర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక ఇందిరాభవన్‌లో ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు నగరం, రూరల్, కోవూరు, సర్వేపల్లి, నియోజకవర్గాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అడహాక్ కమిటీ నాయకులు పి.బాలకృష్ణ, శ్రీధర్, సుధాకర్, కోటేశ్వరరావు, సురేంద్రలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలు , వాటి పరిష్కారానికి నిర్వహించాల్సిన పోరాటాలు, అదే విధంగా ప్రభుత్వం పరిధిలో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. అనంతరం యు.వి.రమణయ్య, సిహెచ్ వి భువనేశ్వర్, బి.హనుమంతు, బి.ప్రతాప్, విజయ్, పరమేశ్వరావు, ఐ.మల్లికార్జులతో నగర నియోజకవర్గ నూతన కమిటీని ప్రకటించారు. కార్యక్రమంలో సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాల జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందని ప్రజలకు అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి అన్నారు. శుక్రవారం జలదంకిలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైడ్ కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందని, దోమలు ప్రబలుతున్నాయని పరిస్థితులు ఇలాగే ఉంటే ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. పల్లెలలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని మహిళలు, చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో సిపిఎం జలదంకి గ్రామ కార్యదర్శి మేలంగి ఆంతోనీ బాబు ఉన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు వేము పెంచలయ్య మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన కల్పించి, మూఢ నమ్మకాలకు దూరంగా ఉంచాలని ఉద్దేశంతో ఈ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ ప్రభాకర్ రెడ్డి, జెవివి మండల నాయకులు గాడి సుధాకర్, లైబ్రరీ అధికారి నారాయణ, ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్‌స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌ను మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాలలో టెస్ట్ ప్రశ్నాపత్రాలను జెవివి ప్రతినిధి షేక్ సంధాని, మేధా స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య విడుదల చేశారు. హైస్కూల్ స్థాయిలో విజేతలైన విద్యార్థులకు 30వ తేదీన చెకుముఖి టాలెంట్ టెస్ట్ ఉంటుందని తెలిపారు. ఫస్ట్, సెకండ్, థర్డ్ విజేతలు జిల్లాస్థాయిటెస్ట్‌లో పాల్గొనవచ్చని తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి మర్రిపాడు : మండలంలోని రాజుపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన బత్తుల వెంకటేశ్వర్లును పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో కలిశెట్టి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో అంకితభావంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన హెచ్ఎం వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నయ్య, విజయభాస్కర్ రెడ్డి, సుబ్బయ్య, శ్రీనివాసులు, వెంకట రెడ్డి, వెంకట సుబ్బయ్య, సుధాకర్, ఆశా కార్యకర్త ఉమారాణి, అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి, గ్రామస్తులు కృష్ణంరాజు, మదన్ మోహన్, రాజా, తిరుపతి రాజు, శ్రీనివాసులు, యానాదయ్య, అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-సంగం : స్థానిక హౌసింగ్ కార్యాలయంలో శుక్రవారం హౌసింగ్ డిఇ శ్రీహరి గోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి గృహ నిర్మాణాల పనితీరు గురించి ఎఇ కరీముల్లాను అడిగి తెలుసుకున్నారు.

నేడు గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని 17వ వార్డులో వెలసివున్న భక్తుల ఆరాధ్య దైవమైన మహిమానుతమైన మహబూబ్ సుభాని గ్యార్ని ఏ షరీఫ్ గంధ మహోత్సవం శనివారం నిర్వహిస్తున్నట్లు 17వ వార్డు కౌన్సిలర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షేక్.సర్దార్, దర్గా నిర్వాహక కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం సోదరులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్ చైర్మన్ షేక్.సర్దార్ ఆధ్వర్యంలో ప్రతేడాది ఘనంగా నిర్వహించే ఈ గంధ మహోత్సవానికి ఆత్మకూరు పట్టణంతోపాటు జిల్లాలోని పలు మండలాల నుండి భక్తులు భారీగా వస్తూ ఉండడం వల్ల వారికి కావాల్సిన ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

వలంటీర్ పోస్టుకు మూడు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి : వెంగళరావు నగర్‌లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుకు మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఇఒపిఆర్‌డి మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్న వలంటీర్ పోస్టులకు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13న ఎంపికైన వారికి నియామకపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపి, సిబ్బంది, గాజుల ఇమ్రాన్, పాల్గొన్నారు.

రూ.10వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఉదయగిరి : మహబూబ్ సుభాని గంధమహోత్సవ అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎంఎల్‌ఎ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు రూ.10వేల ఆర్థికసాయం చేశారు. శుక్రవారం స్థానిక అన్నపూర్ణ కాంప్లెక్స్ వెంకటసుబ్బయ్య దుకాణం ఎదుట గంధ మహోత్సవ కమిటీ సభ్యులకు బొల్లినేని వెంకటరామారావు ఆదేశంతో మండల కన్వీనర్ చింతలపూడి ఐయన్న ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులతో ఆర్థికసాయం అందజేశారు. బొజ్జ నరసింహులు, మాభాషా, రాజా, వెంకటస్వామి, కాంతారావు, మేస్త్రి వెంకటేశ్వర్లు, నాగయ్య, పులి సంధాని, సురేష్, పిచ్చయ్య, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నలందలో ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని నలంద హైస్కూల్, గాయత్రి నగర్‌లో శుక్రవారం ఫుడ్‌ఫెస్టివల్ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మాధవరెడ్డి (ఫిజియోథెరపీ అండ్ ఎడ్యుకేషనలిస్ట్), డాక్టర్ శివప్రసాద్ (మూత్ర అండ్ థైరాయిడ్ స్పెషలిస్ట్), నలంద పాఠశాల కరస్పాండెంట్ యమ్‌డి వసీం, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.ఉమ పాల్గొన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు అనేక రకాల వంటకాలు ఇంట్లో తయారు చేసుకొచ్చారు. పాల్గొన్న తల్లిదండ్రులకు బహుమతులను అందజేశారు.

'ఎన్‌డిటి'తో భవన సామర్థ్యం నిర్ధారణ

ప్రజాశక్తి-కోవూరు : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పురాతన కట్టడాలను ఎన్‌డిటి విధానం ద్వారా అతి సులభంగా భవన శక్తి సామర్థ్యాన్ని నిర్ధారణ చేయగలమని వేలూరు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రామమోహన్ అవగాహన కల్పించారు. గంగవరంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. సివిల్ విభాగ అధిపతి పి.సాయిశర్మ, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ డాక్టర్ సందీప్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై టిడిపి విమర్శలు

ప్రజాశక్తి - కావలి : కొత్తగా కడుతున్న జగనన్న ఇల్లు ఒకటి వర్షానికే తడిచి కూలితే, దాన్ని చూపించి, టిడిపి నాయకుడు మాలేపాటి సుబ్బానాయుడు తమ ఎంఎల్‌ఎపై అవినీతి ఆరోపణలు చేయడం చూస్తే తమ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక "ఏడుపుగొట్టు రాజకీయాలు చేస్తున్నారని వైసిపి నాయకులు విమర్శించారు. శుక్రవారం కావలి ఎంఎల్‌ఎ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో వైసిపి నాయకులు మద్దిబోయిన వీరరఘు, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో 'విట్స్' ప్రతిభ

ప్రజాశక్తి - కావలి : ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్, బాస్కెట్‌బాల్ క్రీడలకు 2023-24 విద్యా సంవత్సరానికి టీమ్‌లను సెలెక్షన్ చేయడానికి వివిధ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన క్రీడాకారుల ఎంపికలో విట్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా టెన్నిస్ క్రీడావిభాగానికిగాను అనంతపూర్ జెఎన్‌టియుఎ ఎంపికైన విట్స్ కళాశాల విద్యార్థులు యం.సాత్విక్, కౌశిక్, తదుపరి మదిలీపట్నంలో జరుగబోయే సౌత్‌జోన్ క్రీడలో పాల్గొనారు, అలాగే బాస్కెట్‌బాల్ క్రీడావిభాగానికి గానూ శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతిలో ఎంపికైన బి.భువనేశ్వర్, తదుపరి చెన్నై, ఎస్ఆర్‌ఎమ్ యూనివర్సిటీలో జరుగబోయే సౌత్‌జోన్ టోర్నమెంట్‌లో పాల్గొనబోతున్నారని అర్హత సాధించడం ఎంతో సంతోషకరమైన విషయంగా పరిగణించవచ్చని కళాశాల యాజమాన్యం తెలిపింది. తమకళాశాల విద్యార్థులు సౌత్‌జోన్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దత్తాత్రేయశర్మ, ఫిజికల్ డైరెక్టర్ ఏడుకొండలు, అధ్యాపకులు తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు.

పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రం ఉంటే తప్పేంటి..?

ప్రజాశక్తి-జలదంకి : ప్రభుత్వ పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రం ఉండకూడదా అని, అంగన్‌వాడీ కార్యకర్త ఎస్‌సి అని పాఠశాల వద్ద సెంటర్ నడుపకొనివ్వరా అంటూ జలదంకి ఎంఇఒలను కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్‌నాయుడు ప్రశ్నించారు. జలదంకిలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖపై నివేదికను ఎంఇఒ సమావేశంలో చెబుతుండగా రావి ప్రసాద్‌నాయుడు ప్రశ్నించారు. కేశవరంలో జరుగుతున్న పరిణామాలను ప్రశ్నించారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లు దాదాపుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహిస్తుంటే ఇక్కడ మీరు మాత్రం వేరుగా ఉంచని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఎంఇఒలను కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ బాబు మండల అధ్యక్షుడు జి.వెంకట రమణయ్య, తహశీల్దార్ రమణారావు, జెడ్పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, ఎపిఎం శ్రీధర్ రావు, ఎపిఇ శ్యామల, ఆరోగ్యమిత్ర ఎఇ సతీష్ బాబు, సిడిపిఒ పద్మకుమారి, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ తోటి మల్లికార్జున ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవి ప్రకాష్, ఐసిడిఎస్ ఎఇ రోజ్ మేరీ, శివ, ఎంఇఒలు శ్రీధర్, నాగేశ్వరరావు, ఎంపిటిసిలు చింతలపూడి విజయలక్ష్మి, వానుపల్లి లీలావతి, కృష్ణారెడ్డి, ఇంద్ర సుధాకర్, మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'మళ్లీ జగనే ఎందుకు కావాలి'



సంక్షేమబోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపిపి కేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సంక్షేమ సారథి సిఎం జగన్‌మోహన్ రెడ్డి అని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నువ్వూరుపాడు సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎపికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, ఇఒపిఆర్‌డి, ఎఒ, స్థానిక నాయకులు గడ్డం శ్రీనివాసులు రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మాల్యాద్రి, దేపూరు భాస్కర్ రెడ్డి, రఘురామి రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాలుగా జగనన్న అమ్మఒడి, రైతు భరోసా, ఆసరా, పెన్షన్ కానుక మొదలైన 25 సంక్షేమ పథకాల ద్వారా నేరుగా డిబిటి ద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చుతున్నట్లు తెలిపారు. జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో గుర్తించిన ప్రతి సమస్యను అవగాహన చేసుకుని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ప్రజాప్రతినిధులు అధికారులు ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా దాదాపు నాలుగున్నర సంవత్సరం ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని అరుంధతీయవాడ సచివాలయం పరిధిలో ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో ప్రతి సచివాలయం పరిధిలో డిబిటి, నాన్ డిబిటి పథకాల ద్వారా ప్రజలకు అందించిన నగదు వివరాలు తెలిపే బోర్డులు మున్సిపల్ కమిషనర్ బి. నాగేశ్వర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, కౌన్సిలర్లు మహబూబ్ బాషా, తోకల తిరుపతమ్మ, కొప్పోలు రమాదేవి, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, శివకోటారెడ్డి, కొండ వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్, కొప్పోలు చిన్నపరెడ్డి, రహీం, కేత రవి, బాలచెన్నయ్య, శీను, తదితరులున్నారు.



మాట్లాడుతున్న సిహెచ్ ఆదిశేషయ్య

ప్రజాశక్తి-దగదర్తి : దగదర్తిలోని మిక్సిడ్ కాలనీలో వై నీడ్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం జెడ్‌పిటిసి తాళ్లూరు స్వరూపరాణి, ఎంపిపి తాళ్లూరి వెంకటకృష్ణ ప్రసాద్ నాయుడు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగన్మోహన్ రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి అవ్వాలనే దానిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అధికారుల నిర్లక్ష్యం కారణంగా అందకుండా ఉంటే అట్టివారిని ఉపేక్షించేది లేదంటూ వారు హెచ్చరించారు. ఇండ్ల వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి, వైసిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : అణగారిన వర్గాల అభ్యున్నతి సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు (సిద్ధయ్య) అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామాపురం సచివాలయం వద్ద వివిధ సంక్షేమ పథకాలతో రూపొందించిన బోర్డును శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అలీ అహ్మద్, ఎంపిపి గువదకట్ల వెంకట లక్ష్మమ్మ, మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, జెసిఎస్ కన్వీనర్ బొద్దు వెంకటేశ్వర్లు, దారపునేని చెన్నారాయుడు, కోఆప్షన్ సభ్యుడు జిలాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు : రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల వలన నూరు శాతం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని ఎంపిడిఒ చంద్రశేఖర్ అన్నారు. గుడ్లూరులోని రెండు సచివాలయం కేంద్రంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు ద్వారా చేసిన రూపాయలు ప్రజలకి అందజేయడం ముఖ్యమంత్రి జగన్ కే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి వై వెంకటేశ్వర్లు, తహశీల్దార్ సూర్య నారాయణ సింగ్, వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు, మండల వైసిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : రాష్ట్రానికి సిఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలో చెప్పాలని కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలరెడ్డి దినేష్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మన్మధరావుపేట జాన్పేటలో ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, సీనియర్ నాయకులు మాతూరు శ్రీనివాసులు రెడ్డి, మండల అధ్యక్షుడు చెముకుల శ్రీనివాసులు, నాయకులు సత్యంరెడ్డి, మహిళా నాయకులు భువనమ్మ, కామేశ్వరమ్మ, నక్క ప్రభాకర్, కప్పల రమేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



జలదంకిలో...

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి సచివాలయం-2 పరిధిలో జగనే ఎందుకు మళ్లీ సిఎం కావాలి అనే కార్యక్రమాన్ని శుక్రవారం సర్పంచ్ చలంచర్ల అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని నాయకులను కార్యకర్తలను ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పార్టీ కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ను ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఇసుక మదన్మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచ్ తమ్మినేని సతీష్, బోడి మల్ల కృష్ణారెడ్డి, సురే శేషారెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, నాయకులు దామెర్ల దేవదాసు, కోఆప్షన్ సభ్యులు ఫయాజ్, మాజీ సభ్యులు సయ్యద్ ఖాజారహంతుల్లా, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టారని భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇర్లపాడు సచివాలయంలో వైసిపి జెండాను సీనియర్ నాయకులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు అందజేసిన సంక్షేమ పథకాల జాబితాను ఎంపిడిఒ నాగమణి డిస్‌ప్లే చేశారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ సిద్ధారెడ్డి మోహన్ రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, సర్పంచ్ గుర్రం శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి మెంబర్ అబ్దుల్లా, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు, యువజన మండలి మస్తాన్, నాయకులు దుద్యుగుంట జయరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు,నాయకులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కలిగిరి : సచివాలయం-2లో జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాలు గొప్పగా జరుగుతున్నాయని అన్నారు. ప్రజల్లో వచ్చే స్పందనే నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాలూరు రెడ్డి, మండల కన్వీనర్ కాటన్ రవీందర్ రెడ్డి, జెసిసి కన్వీనర్ చెరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కలిగిరి టౌన్ ప్రెసిడెంట్ బండారు మల్లికార్జున, సర్పంచ్ ఉపసర్పంచ్ కొండారెడ్డి, పోలయ్య, కోడూరు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కార్మికులపై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి మున్సిపాలిటీలో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, వారిపై నిర్లక్ష్యం తగదని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకొని పోయినట్లు, అయినప్పటికీ సంవత్సరాల తరబడి సమస్యలు పరిష్కరించలేదని ఇప్పటికీ ముగ్గురు కమిషనర్లు మారినా కార్మికుల సమస్యలు పరిష్కరించ లేదన్నారు. కొత్తగా వచ్చిన కమిషనర్ తాను కొత్త అని చెప్పి కాలయాపన చేసి వెళ్లిపోతున్నారే తప్ప కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని తెలిపారు. కార్మికులకు ఇవ్వాల్సిన వస్తువులు పనిముట్లు కూడా ఇవ్వడం లేదన్నారు. కావలి మున్సిపాలిటీలో ఉన్న దౌర్భాగ్య స్థితి ఏ మున్సిపాలిటీలో లేదని ఇప్పటికైనా కమిషనర్ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో త్వరలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఆర్‌డిఒకు హాస్టల్ వార్డెన్లు ఫిర్యాదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లోని వార్డెన్లను కొందరు విద్యార్థి సంఘాల నాయకులు ఫోన్లు చేసి బెదిరింపు ధోరణి వ్యవహరిస్తున్నారని సరైన చర్యలు తీసుకోవాలని ఎబిసిడబ్ల్యూఒ సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో పలువురు వార్డెన్లు, సిబ్బంది, ఆర్‌డిఒ కె.మధులతకు ఫిర్యాదు చేశారు. శ్రీదేవి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఆత్మకూరు డివిజన్ ప్రాంతంలో తాను విధులు నిర్వహిస్తున్నానని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురు కాలేదని, మితిమీరిన ధోరణిలో తనకే పలుమార్లు ఫోన్ చేసి బెదిరించడంతో అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన ఆర్‌డిఒ కె.మధులత ఆ ఫోన్ నెంబర్లు ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవాలని డిఎస్‌పి కోటారెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారని తెలిపారు. విజయలక్ష్మి, మమత తదితరులున్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-కావలి : రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి.ఎన్.ప్రసాదరావు ఆధ్వర్యంలో వారి భార్య విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బీవీ రత్నమ్మ పేరుపై విజేతలకు శుక్రవారం విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అభినందనలు, బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్ ఖాదర్‌భాషా అధ్యక్షత వహించి, ముఖ్య అతిథులుగా ఎంఇఒలు సిహెచ్. వెంకటసుబ్బయ్య, బి గోవిందయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో విశ్వశాంతి, ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ డి.వి.రమణయ్య, హరినాద్, గంగాధర్, రమేష్, లక్ష్మయ్య, బాలిరెడ్డి, సుబ్బయ్యలు పాల్గొని, విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన, ఆంధ్ర కేసరి పాఠశాల విద్యార్థులు, కె.గౌతమ్ సాయి, జి ధీరజ్ కుమార్, టివిజి.వర్షిత, జెడ్‌పి పాఠశాల జలదంకి నుంచి టి.కావ్య ఉన్నత ర్యాంకులు సాధించారు. 30మందికి మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు.

'చలో విజయవాడ' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

సిపిఎం ఆధ్వర్యంలో 15వ తేదీన చేపట్టే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సిపిఎం మండల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల నుంచి వచ్చిన సిపిఎం సభ్యులతో ఆయన మాట్లాడారు. సిపిఎం ఆధ్వర్యంలో 15వ తేదీన జరగబోయే చలో విజయవాడ కార్యక్రమానికి ప్రతీగ్రామం నుండి సిపిఎం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇద్దరూ కేసులలో జైలుకెళ్లి బెయిల్‌పై బయట తిరుగుతున్న వారే కావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. ఇలాంటి నాయకులను ఎన్నుకున్నందుకు ప్రజలు పశ్చాత్తాపం పడుతున్నారన్నారు. రాష్ట్రానికి, దేశానికి బిజెపి చేస్తున్న అన్యాయాన్ని అధికార పార్టీ కానీ ప్రతిపక్ష పార్టీ కానీ ఏనాడు ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఏ పార్టీ వచ్చినా హామీలకే పరిమితం అవుతున్నాయి తప్ప కార్యరూపం దాల్చిన దాఖలాలు లేవన్నారు. బిజెపి ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధి కోసం కులాలు మతాల మధ్య గొడవలు పెడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేయడమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుంటే రాష్ట్రంలో పాలిస్తున్న అధికార పార్టీ గానీ ప్రతిపక్ష పార్టీ కానీ ఏనాడు ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం వైసిపి, టిడిపి, జనసేన వాళ్లకి లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్‌కె చాన్‌బాషా, ఉపాధ్యక్షులు మనోహర్, మండల డివైఎఫ్ అధ్యక్షులు చీమకుర్తి శ్రీనివాసులురెడ్డి, రైతు సంఘం నాయకులు వెన్ను వేణు, శరత్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టివివి ప్రసాద్

పారిశుధ్య కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-కావలి రూరల్

5 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, రక్షణ సామాగ్రి అందించాలని మున్సిపల్ కార్మికులు అనేక సార్లు విన్నవించుకున్నప్పటికీ స్పందన లేకపోవడంతో ఎఐటియుసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు శుక్రవారం సమ్మెబాట పట్టారు. విధులను బహిష్కరించి తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మెలోనే ఉంటామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చెపట్టి, అక్కడే బైఠాయించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పోర్తి నాగరాజు, వ్యకాసం అధ్యక్షుడు దమ్ము దర్గా బాబు, ఇతర నేతలు విచ్చేసి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కార్మికులు కష్టపడి పనిచేస్తే కనీసం జీతాలు కూడా ఇవ్వలేకపోవడం దారుణమన్నారు. 5నెలలుగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాహనాల మరమ్మతుల ఖర్చులు కూడా ఇవ్వడం లేదని, డ్రైవర్లే భరించాల్సి వస్తుందన్నారు. 4 సంవత్సరాలుగా కార్మికులకు అందించాల్సిన కొబ్బరినూనె, సబ్బులు కూడా వెంటనే అందించాలన్నారు. ఈపిఎఫ్, ఈఎస్ఐ సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు. దానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని, కార్మికుల న్యాయమైన అన్ని సమస్యలు తీరుస్తామని హామీనిచ్చారు. కార్మిక నాయకులు సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. మధ్యాహ్నం కార్మికులందరూ విధుల్లోకి వెళ్లారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లి అంకయ్య, కావలి పట్టణ అధ్యక్షులు ఆది నారాయణ, గుంజి కిషోర్, తన్నీరు వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

డాక్టర్ శివన్నారాయణ ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లూరు



జిల్లా వైసిపి వైద్య విభాగం కార్యదర్శిగా గుడ్లూరుకు చెందిన ఆర్ఎంపి డాక్టర్ అలవలపాటి శివన్నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు డాక్టర్ శివన్నారాయణకు వైసిపి ప్రధాన కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినట్లు డాక్టర్ శివన్నారాయణ తెలిపారు. వైద్య విభాగం కార్యదర్శిగా నియమితులైన శివన్నారాయణ శుక్రవారం కందుకూరులో ఎమ్మెల్యే మానుకుంట మహీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి వైద్య విభాగం పటిష్టతకు కృషి చేయాలన్నారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి-ఉలవపాడు : మండల కేంద్రంలో మైన ఉలవపాడు సచివాలయం2 పరిధిలో "మా నమ్మకం నువ్వే జగనన్న" అనే కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీఓ ఎల్ చెంచమ్మ పాల్గొని సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, రామాల సింగారెడ్డి, మాని కుల నాగలక్ష్మి, ధనకోటి, నాయకులు పాల్గొన్నారు.

2న శిలలు పున:ప్రతిష్ట

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పోతురాజు స్వామి గుడి వద్ద నాగ వాసాలు శిలల పునఃప్రతిష్ఠా కార్యక్రమం డిసెంబరు 2వ తేదీన నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. కారంపూడి పిడుగు తరుణ్ చెన్నకేశవ పీఠాధిపతి సంస్థాన్ పల్నాటి వీరాచరా పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్ కుమార్ స్వామి శుక్రవారం కందుకూరు చేరుకుని ముహూర్తం ఖరారు చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు తరలి రావాలని కోరారు. పిడికిటి వెంకటేశ్వర్లు, పల్నాటి చెన్నయ్య, మాదాల మాల్యాద్రి, తొట్టెంపూడి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఆలయాలభివృద్ధికి సిఎం కృషి

ప్రజాశక్తి-కోవూరు : రాష్ట్రంలో ఉన్న పురాతన ఆలయాల అభివృద్ధికి సిఎం జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న కృషి గొప్పదని ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. వేగూరు గ్రామంలో శుక్రవారం కైలాస స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి పార్వతి, జెడ్‌పిటిసి శ్రీలత, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రూప్ కుమార్ యాదవ్, వైస్ ఎంపిపి శివుని నరసింహారెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణశాఖ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-కావలి : కావలి గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాన్ని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ముట్టడించారు. తేలికపాటి జల్లులకే పేకమేడల్లా జగనన్న ఇళ్లు కూలుతున్నాయని టిడిపి ఆందోళన నిర్వహించింది. టిడిపి నాయకులు కార్యాలయానికి వస్తున్నారని తెలుసుకొని హౌసింగ్ అధికారులు ముందుగానే వెళ్లిపోయారు. రెండు రోజుల క్రితం కావలిలో కురిసిన చిరుజల్లులకే జగనన్న ఇళ్లు పేక మేడల్లా కూలిపోతున్నాయని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. ఆయన ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, టిడిపి పట్టణ, రూరల్ మండల నాయకులు వందలాది సంఖ్యలో జగనన్న కాలనీలను సందర్శించారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులు తక్షణమే తమ ఇళ్లను పరిశీలించి నాణ్యత గురించి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కూలుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణంపై, నాణ్యత ప్రమాణాలపై, అవినీతిపై, జగనన్న లేఅవుట్ పేరుతో జరిగిన అక్రమ గ్రావెల్‌పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

'శ్రీ సాయి' విద్యార్థిని ఫస్ట్

ప్రజాశక్తి-కావలి : ఇటీవల విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం విడుదల చేసిన రెండవ, నాలుగవ సెమిస్టర్ ఫలితాలలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థిని వి.ప్రసన్న బిఎస్‌సి (ఎం.ఎస్.సి.ఎస్) 9.81 మార్కులతో కావలి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచి, కళాశాల ఖ్యాతిని మరొకసారి నిలిపిందని కళాశాల కరస్పాండెంట్ నగళ్ల శ్రీనివాస కిరణ్ పేర్కొన్నారు. తమ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన కళాశాల ఆణిముత్యాలు సైద్ .అస్మా 9.64 (బి.ఎస్.సి), ఎస్.మయూరి9.64(బి.ఎస్.సి), కె.అజిత 9.51 (బి.ఎస్.సి.), బి మేఘన 9.37 (బి.ఎస్.సి.), జి.కీర్తి 9.24 (బి.జడ్.సి), జి అపూర్వ 9.2 (బిఎస్‌సి), సిహెచ్ ఓం ప్రకాష్ (బి.కామ్) 9.16, ఎం ప్రత్యూష 9.12 (బి. జడ్.సి), స్రవంతి 9.09 (బి.ఎస్.సి.), బీవీ కౌశిత 9.07 (బి ఎస్.సి.), బి మంజుల 9.02 (బిఎస్‌సి), ఎం పూజిత 9.02 (బిఎస్‌సి), బి సౌమ్య 9.0 (బిఎస్‌సి), పి ప్రవల్లిక 9.0 (బీకామ్) విద్యార్థినులు అని తెలిపారు. అలాగే వి.ఎస్, విశ్వవిద్యాలయం అంతర కళాశాల పురుషుల కబడ్డీ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు రన్నర్స్‌గా నిలవడం గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ నగళ్ల శ్రీనివాస కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బీబావలి, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మంద సాంబశివయ్య, అధ్యాపకులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఉద్యోగులు శుక్రవారం రెడ్‌క్రాస్‌లో రక్తదానం చేశారు. వారు మాట్లాడుతూ ప్రతీసంవత్సరం నవంబర్ 10వ తేదీన అటవీ ఉద్యోగుల సంస్మరణ దినంగా పాటిస్తామన్నారు. వై.శేషుబాబు, ఆర్ సుమన్, కె సురేష్, ఐ అనీల్ కుమార్, కె పవన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-కలిగిరి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాల్యవివాహల నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి సిడిపిఒ, వింజమూరు తహశీల్దార్, ఎంపిడిఒ, ఎంఇఒ, ఎపిఎం, వైద్య శాఖ, మహిళా పోలీస్‌లు హాజరయ్యారు.

4న ఢిల్లీలో ప్రదర్శన


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దళితుల హక్కులు, సామాజిక న్యాయం, జస్టిస్ పున్నయ్య సిఫార్సుల అమలు, భూ సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 4న జరిగే ప్రదర్శన ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆత్మకూరు నాగయ్య ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.

అభివృద్ధి చెందారనడం అన్యాయం

ప్రజాశక్తి-కావలి : ఇటీవల కావలిలో జరిగిన సామాజిక సాధికార చైతన్య యాత్ర సందర్భంగా బీద మస్తాన్ రావు, జూపూడి ప్రభాకర్లు మాట్లాడుతూ జగనన్న రాజ్యంలో 95శాతం వరకు బహుజనులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందారని చెప్పడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జూపూడి ప్రభాకర్ తన చేతుల మీదుగా టిడిపి ప్రభుత్వంలో కోట్ల రూపాయలు బడుగువర్గాలకు పంపిణీ చేస్తే జగనన్న రాజ్యంలో ఒక్క రుణమన్నా పేద ప్రజలకు ఇప్పించావా అని ప్రశ్నించారు. ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ జెండా ఎత్తుతూ, దళితులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జెడ్డా వాసు, అశోక్, చౌటూరి వెంకట రత్నం, జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మినర్సు పాల్గొన్నారు.

వ్యక్తిపై హత్యాయత్నం

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కలివెల బాలస్వామి అనే వ్యక్తిపై శుక్రవారం చీకట్లో గుర్తుతెలియని వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. బాధితుడు కూలి పనులకు వెళ్లి ఇంటికి వచ్చి రాత్రి ఇంటి ఆరు బయట నిద్రస్తుండగా శుక్రవారం చీకట్లో గుర్తుతెలియని ఓ వ్యక్తి కత్తితో ముఖంపై దాడి చేయగా బాధితుడు గట్టిగా కేకలు వేయడంతో కుటుంబ సభ్యులం ప్రతిఘటించే లోపు దాడి చేసిన వ్యక్తి పారిపోయాడని, బాధితుడిని 108 అంబులెన్స్‌లో సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఉదయగిరి ఆసుపత్రికి తరలించామని తెలిపారు.



'అవెన్యూస్'లో ముందస్తు దీపావళి

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ప్రశాంతి నగర్ బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ సెకండరీ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రీమియర్ స్కూల్ చిన్నారులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత మధ్యాహ్నం ప్రైమరీ హై స్కూల్ విద్యార్థులతో నరకాసుర వధం అనే పౌరాణిక నాటకం ప్రదర్శించారు. తదుపరి చిన్నారులతో నృత్య ప్రదర్శన గావించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పెనుబల్లి కృష్ణ చైతన్య, స్కూల్ ప్రిన్సిపల్ మీరా ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.